

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 384 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 3 ఏప్రిల్ 2025 | వెల : 4/-



## వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

- కానీ 163 కోట్లేనా?
- వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడి
- రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే
- అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారు
- అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోంది

# బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

- బీసీ రిజర్వేషన్లపై కేంద్రం దిగిరావాలి, లేకుంటే..: రేవంత్‌రెడ్డి
- బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలి
- దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం
- అందుకే కేంద్రం కుట్రపూరితంగా జనగణన కూడా చేయడం లేదు.




న్యూఢిల్లీ

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఆమోదిస్తే.. గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటని ప్రధాని మోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ ఆలోచనా విధానం.. బీసీలకు వ్యతిరేకమన్న ఆయన.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జంతర్ మంతర్‌లో జరిగిన బీసీ సంఘాల పోరు గర్జనలో పాల్గొని ఆయన ప్రసంగించారు. బీసీల లెక్క తేలకుండా రిజర్వేషన్లు ఇవ్వలేమని కోర్టులు చెబుతున్నాయి. లెక్కలు పక్కగా తీస్తేనే బడుగులకు న్యాయం జరుగుతుంది. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. అందరి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అందుకే అధికారంలోకి వస్తే కులగణన చేయిస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. జనగణనతోనే కులగణన చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ పార్టీ విధానం. అందుకే కేంద్రం కుట్రపూరితంగా - మిగతా3లో



## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే

- రెండో స్థానంలో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్
- మూడో స్థానంలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్
- 18వ స్థానంలో అదానీ, అంబానీలు
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా.. విడుదల



## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్

- భారత నౌకాదళం స్వాధీనం
- అనుమానాస్పద నౌకలను తనిఖీ
- భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర
- ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్

## ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

- హెచ్‌సీయూ భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని
- టీజీఐఐసీ)కి బదిలీ చేసి, చదును చేయడాన్ని వెంటనే ఆపాలని హైకోర్టులో పిల్ దాఖలు
- కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కీలక ఆదేశాలు జారీ
- కంచ గచ్చిబౌలి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపాలి




హైదరాబాద్

తెలంగాణ హైకోర్టులో కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా పడింది. రేపు మధ్యాహ్నం 2:15కి వాయిదా వేసింది. రేపటి వరకు హెచ్‌సీయూ భూముల్లో చెట్లు కొట్టివేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు అటవీ భూములను తెలంగాణ ఇండ్రస్టియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ)కి బదిలీ చేసి, చదును చేయడాన్ని వెంటనే ఆపాలని హైకోర్టులో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ కె.బాబురావు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. 'సర్వే నంబర్ 25లోని కంచ గచ్చిబౌలి - మిగతా3లో



### బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై

## కేసీఆర్ సన్నాహక సమావేశం!

- ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు హాజరు
- ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం
- మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలి
- మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలి



## హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

- నాలుగురోజుల క్రితం మండలంలోని ఓ పోల్ట్రీ ఫామ్‌లో వేల కోళ్లు మృత్యువాత
- అప్రమత్తమైన వైద్య శాఖ అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించారు.
- బర్డ్ ఫ్లూ వల్లే ఆ కోళ్లు మృత్యువాత పడినట్లు నిర్ధారించారు
- కోడి గుడ్లు కూడా ఎవరికీ అమ్మొద్దు అని పోల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

- మేం అన్నీ ఆలోచించే కోర్టు ధిక్కార నోటీసులు ఇస్తున్నాం
- అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు
- అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది
- అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి



న్యూఢిల్లీ

ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీలు మారినా ఉప ఎన్నికలు రావు అని రేవంత్ చేసిన వ్యాఖ్యలను బుధవారం విచారణలో ప్రత్యేకంగా ప్రస్తావించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలే చేసింది. పవిత్రమైన చట్టసభలో ఈ వ్యాఖ్యలు చేయడం... రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ను సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి అపహాస్యం చేయడం కిందకే వస్తుంది. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయకుండా సీఎంకు హితవు చెప్పండి. ఎట్టిపరిస్థితుల్లో ఈ తరహా వ్యాఖ్యలను ఉపేక్షించబోం. అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుంది" అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారు. మేం అన్నీ ఆలోచించే కోర్టు - మిగతా3లో



## కాళ్ల బేరానికి మావోయిస్టులు

- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన
- గత 100 రోజుల్లో వివిధ ఎన్‌కౌంటర్‌లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి
- కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి
- అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం"

# వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి

**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు 2025ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు. వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు.

అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేందన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదని.. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని చెప్పారు. మత విశ్వాసాల విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి రిజిజు అన్నారు. వక్ఫ్ పాలకవర్గాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, మహిళలకు ప్రాతినిధ్యం తీసుకొచ్చేలా కొత్త బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలో సుమారు 40 సవరణలు చేశామన్నారు.గతేడాది ఆగస్టులోనే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ? జేపీసీ కి బిల్లును పంపింది. కమిటీ కొన్ని ప్రతిపాదనలతో బిల్లును ఆమోదించింది. కొత్త వక్ఫ్ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అక్కడ ఆమోదం పొందితే.. వెంటనే రాజ్యసభలో ఇంట్రడ్యూస్ చేయనున్నారు. ఎన్డీయేకు సంఖ్యాబలం ఉండటంతో.. వక్ఫ్ బిల్లుకు దాదాపుగా పార్లమెంట్ ఆమోదం లభించినట్టేనని చెబుతున్నారు.



పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి..

వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఉభయ సభల సంయుక్త కమిటీలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగినంగత చర్చ ఎన్నడూ జరగలేదు. జాయింట్ పార్లమెంట్ కమిటీ (ఉమ్మడి కమిటీ) సభ్యులందరికీ ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇప్పటివరకు అన్ని మతాలు, సామాజిక వర్గాల వారు మొత్తం 284 ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను కమిటీకి సమర్పించారు. 25 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు సైతం తమ అభిప్రాయాలను సమర్పించాయి" అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "...జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ మాకు కాంగ్రెస్ లాంటి కమిటీ లేదు. మాకు ప్రజాస్వామ్య కమిటీ మాత్రమే ఉంది, అది మేధోమథనం చేసి నిర్ణయం తీసుకుంటుంది. 'కాంగ్రెస్ కే జమానే మే కమిటీ హోతీ థి జో తప్పా లగతీ థి'. మా కమిటీ చర్చల ఆధారంగా చర్చిస్తుంది, మార్పులు చేర్పులు చేస్తుంది. మార్పులను అంగీకరించకపోతే, ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రయోజనం ఏమిటి?" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.వక్ఫ్ బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. బీజేపీ హైకమాండ్ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. లోక్‌సభకు విధిగా హాజరు కావాలని విప్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించినట్టు కేంద్రం వెల్లడించింది. జేడీయూ , టీడీపీ సూచనలను బిల్లులో పొందుపర్చినట్టు కేంద్రం స్పష్టం చేసింది. కాంగ్రెస్ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. నేడు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్లుపై మాట్లాడేందుకు ఎన్డీఏ కూటమికి 4 గంటల 40 నిముషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 4 గంటల సమయాన్ని కేటాయించారు.రాజ్యసభలో గురువారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతామని చెప్పారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం, ఆమోదించడం ఒకే రోజు జరిగిపోతుందని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని ఆరోపించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ . బిహార్ సీఎం నితీష్, ఏపీ సీఎం చంద్రబాబు బిల్లుపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర మతాలకు లేని నిబంధనలను ముస్లింలకు ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు.

# కాళ్ల బేరానికి మావోయిస్టులు

**న్యూఢిల్లీ :** మావోయిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. కనిపిస్తే కాల్చేసుడే. 2026 మార్చి కల్లా దేశంలో మావోయిస్టులే లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శపథం చేశారు. అన్నట్టుగానే.. వారానికో ఎన్‌కౌంటర్. పదుల సంఖ్యలో అన్నలు హతమవుతున్నారు. గడిచిన 3 నెలల కాలంలో 130 మంది మావోలను లేపేశాయి ఆర్మ్‌డ్ ఫోర్సెస్. తుపాకుల గర్జనతో అడవుల్లో మరణమృదంగం మోగుతోంది. జవాన్ల టార్గెట్‌గా ల్యాండ్‌మైన్లు పెడుతున్నా.. బలగాలు ముందే పసిగడుతున్నాయి. అంత పక్కాగా సాగుతోంది కూంబింగ్ ఆపరేషన్. వరుస మరణాలు, ఎదురుదెబ్బలతో మావోయిజం అల్లకల్లోలం అవుతోంది. ఎర్రజెండాలు భయంతో వణికిపోతున్నట్టున్నాయి. అమిత్ షా దెబ్బకు ఉలిక్కిపడుతున్న మావోయిస్టులు.. లేటెస్ట్‌గా శాంతి చర్చలకు సిద్ధం అంటూ ముందుకొచ్చాయి. వందలాది మంది కామ్రేడ్లు నేలకొరిగాక.. ఉద్యమమే తుడిచిపెట్టుకుపోతుంటే.. ఇంతటి క్లిష్ట సమయంలో.. ఇంత ఆలస్యంగా శాంతి వచనాలు పలికితే ప్రయోజనం ఉంటుందా? అందుకు, అమిత్ షా ఒప్పుకుంటారా?శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటన విడుదల చేశారు. మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదలైంది. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని లేఖలో కోరారు. సానుకూలంగా స్పందిస్తే కాల్పులను విరమిస్తామని.. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం సృష్టించాలని లేఖలో కోరారు అభయ్.ఆపరేషన్ కగార్ పేరుతో సీఆర్పీఎఫ్, కోబ్రా, ప్రత్యేక బలగాలు కలిసికట్టుగా స్పెషల్ కూంబింగ్ చేస్తు?న్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్‌ను డైరెక్ట్‌గా డీల్ చేస్తున్నారు. అబూజ్‌మడ్‌లో మావోయిస్టులను ఏరిపారేస్తున్నారు. గత నెలలో ఒకే ఎన్‌కౌంటర్లో 30 మందికి పైగా మావోలు మరణించారు. ఆ తర్వాత మరో 10 మంది హతమయ్యారు. ఇలా ఫిబ్రవరిలో 40 మంది.. జనవరిలో 48 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు చంపేశాయి. గతేడాది ఛత్తీస్‌గడ్, దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్స్‌లో ఏకంగా 235 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఎప్పటికప్పుడు ఈ నెంబర్ పెరుగుతూనే పోతోంది. ఒకప్పుడు 14 రాష్ట్రాల్లో ఉన్న మావో ఉద్యమం.. ప్రస్తుతం ఛత్తీస్‌గడ్‌కు మాత్రమే పరిమితమైంది.కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో టార్గెట్‌గా పోలీస్ బలగాలు అడవుల్ని జల్లెడ పడుతున్నాయి. అయితే, ఎంత గాలిస్తున్నా.. మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా మాత్రం చిక్కడు దొరకడు టైప్‌లో తప్పించుకుంటూనే ఉన్నాడు. కేంద్ర బలగాలకు చుక్కలు చూపిస్తున్నాడు. అబూజ్‌మడ్‌లో ప్రస్తుతానికి ఫుల్ యాక్టివ్‌గా ఉన్నది హిడ్మా ఒక్కడే. అతని కోసమే పోలీస్ వేట. ఎంతగా వెంటాడినా.. కుక్కలు, డ్రోన్లు, హెలికాప్టర్లతో గాలించినా.. హిడ్మా మాత్రం దొరకట్లే. అతని కోసం ఏకంగా 125 గ్రామాల్లో జల్లెడ పడుతున్నారు. హిడ్మా హతమైతే.. ఇక దండకారణ్యంలో మావోయిజం అంతమైనట్టే. బహుషా అందుకే కాబోలు.. సడెన్‌గా మావోయిస్టులు శాంతి ప్రతిపాదనలో ముందుకొచ్చారు. కాల్పులు ఆపేస్తే.. తాము చర్చలకు వస్తామంటూ డీల్ తీసుకొచ్చారు. ఈ ఎత్తుగడ హిడ్మాను కాపాడుకోవడానికేనా? భద్రతా బలగాలది అప్పర్ హ్యాండ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో కాల్పుల విరమణకు కేంద్రం ఒప్పుకుంటుందా? అమిత్ షా అంత అమాయకుడా? చూడాలి ఏం జరుగుతుందో. కేంద్రం నో చెబితే మాత్రం.. అమిత్ షా చెప్పినట్టే వచ్చే ఏడాది మార్చి కల్లా మావోయిస్టులు మటాష్.



# డీలిమిటేషన్ సెగ.. ప్రధాని మోదీకి సీఎం స్టాలిన్ లేఖ

నియోజకవర్గాల పునర్విభజన అంశం దక్షిణాది రాష్ట్రాల్లో సెగలు రేపుతోంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టవద్దని దక్షిణాది రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ఇటీవలే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు సమావేశం నిర్వహించి తీర్మానం చేశాయి. ఇందుకు సంబంధించిన మెమోను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించేందుకు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సిద్ధమయ్యారు. ఇందుకోసం ప్రధాని మోదీ ని కలిసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి మార్చి 27వ తేదీన తాను రాసిన లేఖను స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై గత నెల 22న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నేతృత్వంలో దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశమైంది. తమిళనాడు రాజధాని చెన్నైలో తొలి సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎంపీలు, పలువురు ఇతర నాయకులు హాజరయ్యారు. ఎట్టిపరిస్థితుల్లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనీయొద్దని, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించేది లేదని ఈ సమావేశంలో తీర్మానించారు. రెండో సమావేశంలో హైదరాబా ద్‌లో జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.



## రన్యారావుకు భర్త విడాకుల నోటీసులు

**బెంగళూరు :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో జైలులో ఉన్న నటి రన్యా రావుకు మరో షాక్ తగిలింది. ఆమె భర్త జతిన్ హుక్కేరి ఆమె నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. వివాహం అయినప్పటి నుండి, రన్యాతో ఏదో ఒక సమస్యను ఎదురవుతోందని, అందువల్ల, అతను విడాకులు కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. కొంత కాలంగా రన్యా రావుతో జతిన్ దూరంగా ఉన్నాడు. కాగా, అక్టోబర్ 6, 2024న బెంగళూరులోని బాస్టిన్ రెస్టారెంట్‌లో పెళ్లిళ్ల బ్రోకర్ ద్వారా రన్యా, జతిన్ కలుసుకున్నారు. వీరి నిశ్చితార్థం అక్టోబర్ 23, 2024న జరిగింది.వివాహం నవంబర్ 27, 2024న తాజ్ వెస్ట్ ఎండ్ హోటల్‌లో గ్రాండ్‌గా జరిగింది. తరువాత, ఇద్దరు లావెల్లె రోడ్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. కానీ, వివాహం జరిగిన ఒక నెలలోనే రన్యా, జతిన్ మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. పెళ్లైన రెండు నెలలకే రన్యా దుబాయ్ వెళ్లింది. రన్యా తరచుగా దుబాయ్‌కు వెళ్తుండటంపై జతిన్ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవలు ప్రస్తుతం విడాకుల దశకు కూడా చేరుకున్నాయి. అయితే దుబాయ్ వెళ్లొద్దని జతిన్ ఎంత చెప్పినా రన్యా మాత్రం, తన స్నేహితుడు తరుణ్ తో కలిసి బంగారం అక్రమ రవాణా చేసేదని సమాచారం.తాజాగా రన్యా దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్న ఆరోపణలతో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆమె అరెస్టు తర్వాత, ఆఖీఎ అధికారులు ఆమె భర్త జతిన్ హుక్కేరిని కూడా ప్రశ్నించారు. తనను అరెస్టు చేస్తారేమో అని జతిన్ ముందుగానే హైకోర్టును ఆశ్రయించాడు. రన్యా రావుపై వచ్చిన ఆరోపణలతో జతిన్‌కు ఎలాంటి సంబంధం లేదని జతిన్ తరపున సీనియర్ న్యాయవాది ప్రభులింగ నవదగి కోర్టుకు వెల్లడించారు. పెళ్లైన నెలలోపే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు, తమ మధ్య నెలకొన్న విభేదాల కారణంగా విడాకులు కావాలని జతిన్ కోరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్



**న్యూఢిల్లీ:** సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్ఎస్ తార్కాష్‌ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

## మళ్లీ టాప్ ప్లేస్ ఎలాన్ మస్క్‌దే



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 విడుదలైంది. ఈ జాబితాలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తొలిస్థానంలో నిలిచారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. మస్క్ తర్వాత ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ రెండో స్థానంలో నిలిచారు. ఆయన నికర విలువ 216 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 215 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో యూఎస్ టాప్‌లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో 902 మంది సంపన్నులు ఉన్నారు. ఆ తర్వాత చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా.. భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. మరో భారతీయుడు గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఇక ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఫోర్బ్స్ జాబితాలో చేరారు. వీరిలో పలువురు హాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## హైవేపై రెండు బస్సులు, కారు ప్రమాదం.. పలువురు మృతి

**ముంబై:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని బుల్దానాలో బుధవారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. షీగాన్-కామ్‌గాన్ హైవేపై వేగంగా వెళ్తున్న కారు.. బస్సు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన రెండు వాహనాలను మరో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో, క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ధిక్కార నోటీసులు ఇస్తున్నాం. అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు. అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

గత బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని, పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. "వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారు. కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావు. గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉంది. స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయి. ఏవీ మారలేదు. అలాంటప్పుడు అప్పుడు పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని వ్యాఖ్యానించారు.

తెలంగాణ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు నేడు సుప్రీంకోర్టులో మరోసారి విచారణకు వచ్చింది. ఇదివరకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టి వారి తరఫు లాయర్ల వాదనలు విన్నది. (బుధవారం) నాడు స్పీకర్ తరఫున లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. స్పీకర్ చర్యలు తీసుకోవాలని సైతం ధర్మాసనం ఆదేశించలేదా, ఫిరాయింపుల అంశంపై స్పీకర్ చర్యలు తీసుకోకున్నా తాము చూస్తూ ఉండిపోవాలా అని



సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు ధర్మాసనం సమయం కేటాయించింది. విచారణలో ప్రతివాదులుగా ఉన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల తరఫు వాదనలు సుప్రీంకోర్టు ధర్మాసనం విన్నది. 'ఒక రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులపై మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఎలా ఇస్తుంది. స్పీకర్ కు రాజ్యాంగం విశేష అవకాశాలు కల్పించింది. వాటిని కోర్టులు హరించకూడదు. స్పీకర్ నిర్ణయం తీసుకున్నాక కోర్టులు దానిపై న్యాయసమీక్ష చేపట్టే అవకాశం ఉంటుంది. కానీ పలానా సమయానికి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు కోర్టులు చెప్పడం భావ్యం కాదు. కోర్టులు, ధర్మాసనాలు ఇచ్చే సూచనలు పాటించాలా.. లేదా అనేది విశేష అధికారం స్పీకర్లకు ఉంటుంది' అని ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు.సకాలంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు సూచించలేమా అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన వారం రోజుల్లోనే కోర్టులో పిటిషన్ వేశారని ముకుల్ రోహత్గీ తెలిపారు. స్పీకర్ కు దీనిపై ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వకుండా, ఒక పిటిషన్ తరువాత మరో పిటిషన్ వేస్తూ పోయారని సుప్రీంకోర్టు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాయని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇప్పటికే ఏడాది ముగిసింది, మరో నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు ఎలాంటి ఆదేశాలు జారీ చేయకూడదా.. ఇలాగే చూస్తూ ఉండిపోవాలా అని ముకుల్ రోహత్గీని ప్రశ్నించారు. పిటిషనర్ల ఇష్టానుసారం అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకోరని, గత ఏడాది మార్చి 18న పిటిషనర్లు స్పీకర్ కు ఫిర్యాదు చేయగా.. ఈ జనవరి 16న ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారని ముకుల్ రోహత్గీ అన్నారు.ఈ పిటిషన్లపై ఫిర్యాదులు ఇచ్చినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎందుకు చర్యలు తీసుకోలేదని కోర్టు పలుమార్లు అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అంటూ ధర్మాసనం సెటైర్లు వేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా, ఎందుకు జాప్యం జరిగిందని స్పీకర్ కు, తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే నోటీసులు ఇచ్చింది.

# హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ కలకలం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో బర్డ్‌ఫ్లూ వైరస్ కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలంలో బర్డ్ ఫ్లూ విజృంభిస్తోంది. నాలుగురోజుల క్రితం మండలంలోని ఓ పోల్ట్రీ ఫామ్‌లో వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో అప్రమత్తమైన వైద్య శాఖ అధికారులు కోళ్ల రక్త నమూనాలను సేకరించారు. తాజాగా, ఆ కోళ్ల రక్త నమూనా ఫలితాలు విడుదలయ్యాయి. బర్డ్ ఫ్లూ వల్లే ఆ కోళు ్ల మృత్యువాత పడినట్లు నిర్ధారించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు కోడి గుడ్లు కూడా ఎవరికీ అమ్మొద్దు అని పోల్ట్రీ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు.



**బర్డ్ ఫ్లూ మనుషులకు సోకుతుందా?**

పక్షులకు వచ్చే జలుబు. ఏవియన్ ఇన్ఫ్లుయెంజా టైప్ - ఏ వైరస్‌లు వ్యాధి కారకాలు. కోవిడ్%-%19 కారక కరోనా వైరస్‌లో మాదిరిగానే ఈ వైరస్‌లోనూ పలు రకాలు ఉన్నాయి. తక్కువ ప్రభావం చూపేవి కొన్ని.. అధిక ప్రభావం చూపేవి మరికొన్ని. రెండో రకం వైరస్‌లు కోళ్లు ఇతర పక్షులకు తీవ్రస్థాయిలో ప్రాణ నష్టం కలిగిస్తాయి. సాధారణంగా ఏవియన్ ఇన్ఫ్లుయెంజా వైరస్‌లను "హెచ్", "ఎన్"రకాలుగా వర్గీకరిస్తారు. సాధారణంగా ఈ వైరస్‌లు మనుషుల్లోకి ప్రవేశించవు కానీ.. కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర పౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ.

**మనుషులకూ సోకుతుందా?**

మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు అరుదు. కానీ హెచ్5, హెచ్7, హెచ్9 రకాల వైరస్‌లు మాత్రం మనుషుల్లోకి ప్రవేశిస్తాయని ఇప్పటికే రూఢీ అయ్యింది. వైరస్ సోకిన పక్షులను తాకడం, వాటి స్రావాలతో కలుషితమైన ఉపరితలాలను ముట్టుకోవడం ద్వారా మనుషులకూ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. బాగా వండిన కోడిగుడ్లు, చికెన్‌లతో వ్యాధి సోకే అవకాశాలు లేవు.

**ఇతరులకు సోకుతుందా?**

జలుబు లాంటి లక్షణాలే కనిపిస్తాయి. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి, వాంతులు, అతిసారం, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో న్యుమోనియా, శ్వాస సమస్యలు, మరణమూ సంభవించవచ్చు. మనుషుల నుంచి ఇతరులకు బర్డ్‌ఫ్లూ సోకదు.

**ఎలాంటి పక్షులకు సోకుతుంది?**

కోళ్లు, బాతులు, హంసలు, నెమళ్లు, కాకుల వంటి పక్షులపై బర్డ్‌ఫ్లూ ప్రభావం ఉంటుంది. కోళ్లలో అతిసారం, కాలి పంజా ప్రాంతాలు వంకాయ రంగులోకి మారడం, తల, కాళ్లు వాచిపోవడం, వంటివి కనిపిస్తాయి. ముక్కు, ఊపిరితిత్తుల నుంచి వెలువడే ద్రవాల ద్వారా ఈ వ్యాధి పక్షుల్లో వ్యాపిస్తుంది. వ్యాధికి గురైన పక్షుల మలం తగిలినా చాలు. కలుషిత ఆహారం, నీరు ద్వారానూ వ్యాపిస్తుంది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

బాగా ఉడికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. పౌల్ట్రీ రంగంలో పనిచేసే వారు వ్యక్తిగత శుభ్రతను కచ్చితంగా పాటించాలి. కోళ్లఫారమ్‌లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవడం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం, ఎన్95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## గురువు చంద్రబాబు బాటలో..

# శిష్యుడు రేవంత్‌రెడ్డి

కేసీఆర్ హరితహారం చేస్తే.. కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ వ్యవహారంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని.. తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి.. పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారని.. డ్రోన్ కేమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారన్నారు.



**హైడ్రా, రంగనాథ్ ఎక్కడా?**

బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా ? అని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు తెలియదన్నారు. ఫోర్త్ సిటీలో, ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని.. 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుందని ధ్వజమెత్తారు. ఐటీ పార్కులు ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు..? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉందని.. గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో మూడు చెరువులు ఉన్నాయని.. హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. సేవ్ హెచ్‌సీయూ అనే స్లోగన్‌కు ఐదులక్షల మంది మద్దతు తెలిపారని.. ఐదు లక్షల మంది పేయిడ్ బ్యాచేనా? అంటూ ధ్వజమెత్తారు.

**మారణకాండను ఆపాలి..**

బీఆర్ఎస్, కేటీఆర్‌పై విషం కక్కడం ఎందుకు%ౌ%? ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ మద్దతు కోరడం విద్యార్థులు చేసిన తప్పా..? అంటూ నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటం రాహుల్ గాంధీకి తెలియడం లేదా..? చెల్లింపుల కోసమే రాహుల్ గాంధీ మాట్లాడటం లేదా..? హెచ్‌సీయూలో జరుగుతున్న మారణకాండను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము కోర్టుల్లో ఫైట్ చేయకుండా తీర్పు వచ్చిందా ? అంటూ ప్రశ్నించారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఏం చేస్తోందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప పని ఏంటి..? అని నిలదీశారు. రైతుబంధు పేరు చెప్పి తెచ్చిన రూ.10వేలకోట్ల డబ్బులను కమీషన్లకు వాడుకుంటున్నారని.. మాట్లాడిన వాళ్లంతా గుంట నక్కలేనా..? గుంట నక్కలు అయితే జంతువులు కాదా..? తెలంగాణలో మీ లాంటి గుంట నక్కలు ఉన్నాయన్నారు.

## బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి

-మొదటిపేజీ తరువాయి



జనగణన కూడా చేయడం లేదు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయడం లేదు. మండల్ కమిషను కు వ్యతిరేకంగా.. కమండల్ తెచ్చిన చరిత్ర బీజేపీది.

దేశ రాజకీయాలకు తెలంగాణ ఓ వెలుగు. రాహుల్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.

తెలంగాణలో 56.36 శాతం అని పక్కాగా తేల్చాం. ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డే జరుపుకుంటున్నాం. బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేశాం. రిజర్వేషన్ల పెంపు కేంద్ర పరిధిలోని అంశం. అందుకే కేంద్రానికి పంపాం. మేం తెలంగాణలో రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నాం. గుజరాత్‌లో ఇవ్వాలని కాదు. తెలంగాణలో రిజర్వేషన్లు ఆమోదిస్తే గుజరాత్‌కు వచ్చిన నష్టమేంటి?. విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అమలైతేనే బీసీలకు న్యాయం జరుగుతుంది.

**బీసీలు ధర్మయుద్ధం ప్రకటించాలి**

బీసీల రిజర్వేషన్లు పెంచాలనే కోరిక అసంబద్ధమైంది కాదు. అందుకు పలు పార్టీలు కూడా మద్దతు ఈ వేదికపై ప్రకటించాయి. ఎవరేం అనుకున్నా బీసీలకు మేం అడగా నిలబడతాం. మా రాష్ట్రంలో మేం పెంచుకుంటే.. మీకేంటి నష్టం. మేమంతా మద్దతు ఇస్తున్నా మీకు వచ్చిన నష్టమేంటి?. మీ కుర్చీ.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం అని మేం అనడం లేదు. మాకు మీ ప్రాణాలొద్దు.. 42 శాతం రిజర్వేషన్లు కావాలి. ప్రధాని మోదీ మా గుండె చప్పుడు వినాలి. రిజర్వేషన్లకు అనుమతిస్తే పది లక్షల మందితో మోదీకి సన్మానం చేస్తాం. మాకు అనుమతి ఇవ్వకపోతే దేశమంతా కార్చిలా ఉద్యమిస్తాం.

అధికారం, చట్టం మీ చేతుల్లో ఉందని మాపై ఆధిపత్యం చెలాయించాలని చూడకండి. బలం లేకపోయినా వక్ఫ్ బిల్లు తెచ్చారు...మరి బీసీ బిల్లుకు అభ్యంతరం ఏమిటి?. మేం సయోధ్యకు వచ్చాం. గల్లీలో వినిపించుకోవడం లేదని.. ఢిల్లీలో గళం వినిపించేందుకు వచ్చాం. యుద్ధభేరి మోగించే ముందు ఢిల్లీకి రావాలని వచ్చాం. రిజర్వేషన్ల పెంపునకు ఆమోదం తెలపాలి. ఆమోదించకపోతే ఎర్రకోటపై జెండా ఎగరేస్తాం. చెప్పిన మాట వినకపోతే మా సత్తా చూపిస్తాం. తెలంగాణలో ఉద్యోగాలు ఇవ్వని తండ్రీకొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టాం. రిజర్వేషన్లపై దిగి రావాలి.. లేదంటే దిగిపోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీలు వీళ్ల సంగతి తేల్చాలి అని రేవంత్ పిలుపు ఇచ్చారు. బీసీ రిజర్వేషన్లు బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలనే డిమాండ్‌తో హస్తినలో బీసీ గర్జన జరగ్గా.. దేశవ్యాప్తంగా పలు పార్టీల అధినేతలు, ప్రతినిధులు హాజరై మద్దతు ప్రకటించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం..!



భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచించారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని నేతలకు సూచించారు.

సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



**మందమర్రి,ఏప్రిల్02(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీ ప్రాంతానికి చెందిన దాసరి రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పరామర్శించారు.మృతురాలి కుమారుడు సాయి కృష్ణ ప్రస్తుతం ఎమ్మెల్సీ వెంకట్ పిఎగా పనిచేస్తున్నారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని,కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని భరోసా కల్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మృతురాలి చిత్ర పటానికి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సంతాపం తెలిపారు.

# యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు గిరీష్ దారమోని పై మహిళలు,యువకుల దాడి

## ఐదుగురు మహిళల అరెస్టు..

## గిరీష్ దారమోనిపై కేసు నమోదు..




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02** చిత్రగుప్త యూట్యూబ్ చానెల్ యజమాని గిరీష్ దారమోని ఇంట్లోకి చొరబడి దాడి చేసిన సంఘటనలో ఐదుగురు మహిళలను రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ రాధాక్రిష్ణనగర్ లోని జీఎన్ఆర్ హార్మోని అపార్ట్మెంట్ ప్లాట్ నెంబర్ 207లో గిరిష్ దారమోని - షఫాళి కుటుంబం నివాసం ఉంటుంది.వీరి వద్ద గిరిష్ దారమోని తల్లి వాణిశ్రీ దారమోని ఉంటుంది.గిరిష్ దారమోనికి చిత్రగుప్త యూట్యూబ్ చానెల్ ను నిర్వహిస్తు న్నాడు.గతంలో గిరిష్ దారమోని బీజేపీ సోషల్ మీడియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పనిచేశాడు. ఆయనను 2024 నవంబర్ లో పార్టీ సభ్యత్వం, పదవి నుంచి తొలగించారు. మంగళవారం రాత్రి 10:15 నిమిషాలకు రాధాక్రిష్ణనగర్ ఇంట్లోకి చొరబడ్డ కొంతమంది మహిళలు,యువకులు ఆయన ఉన్న గది తలుపులు బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి అతన్ని చితకబాదారు.బట్టలు చింపి చెప్పుల దండ మెడలో వేశారు.అడ్డుకోబోయిన స్నేహితుడు రామక్రిష్ణపై కూడా దాడి చేశారు. కొడుకును కొడుతుండగా అడ్డు వచ్చిన తల్లి వాణిశ్రీ వారమోని, భార్య షఫాళికి స్వల్ప గాయాల య్యాయి.గొడవ జరుగుతుండగా గిరిష్ దారమోని ఫోన్ ద్వారా ఇచ్చిన సమాచారంతో అక్కడికి వచ్చిన పోలీసులకు కూడా గాయాలయ్యాయి.

**తాను ఎవరి గురించి అసభ్యంగా ప్రసారం చేయలేదు గిరిష్ దారమోని :**


తన యూట్యూబ్ చానల్ చిత్రగుప్తాలో మహిళల పట్లగానీ,మరే ఇతర నాయకుల పట్ల గాని అసభ్యంగా ప్రసారం చేయలేదు.జరుగుతున్న సంఘటనపై ప్రసారాలు చేస్తున్నాం..కావాలనే తనపై బీజేపీలోని కొందరు బడా నాయకుల ప్రమే యంతో దాడులు చేస్తున్నారు.తనతో మాట్లాడటా నికి వచ్చిన వారు రాత్రి 10 గంటల తర్వాత వస్తారా..? వచ్చేటప్పుడు చెప్పుల దండ కూడా తీసుకుని వస్తారా..అంటు ప్రశ్నించారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

**ఐదుగురిని అరెస్టు చేశాం...**

**- రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో**

రాత్రి వేళలలో తన ఇంటికి వచ్చి తలుపులు బద్దలు కొట్టి తనపై దాడి చేశారని,అడ్డుకోబోయిన స్నేహితుడు రామక్రిష్ణ,తల్లి వాణిశ్రీ దారమోణి, భార్య షఫాళిలకు కూడా గాయాలైనాయని గిరిష్ దారమోని అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు మహిళలు కాంచన, శోభారెడ్డి,గీతారెడ్డి, పింకి,పూజ,లను అరెస్ట్ చేశాము.దాడిలో పాల్గొన్న ఇతరుల కోసం గాలిస్తున్నాం..దాడి సందర్భంగా పోలీసులను కూడా గాయపరచడంతో ఆ కేసును కూడా నమోదు చేశాం..అదే సమయంలో మహిళలను కించపరిచే విధంగా యూ ట్యూబ్ చానల్లో ప్రసారం చేశాడని ఫిర్యాదు చేయడంతో గిరిష్ దారమోనిపై కూడా కేసు నమోదు చేశామన్నారు.

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ



ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపా న్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీ యులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందూత్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహెూన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది. 1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాతయైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు డయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు. శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది. దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాపా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి- తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది. పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకున్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోంద్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహద్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదులను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్పై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.


## సంపాదకీయం

# ఐఐటిల్లో నియామకాలు తగ్గుతున్నాయా!

భూటాన్, మాల్దీవ్స్ లాంటి సార్క్ దేశాలతో పోల్చితే భారత ప్రభుత్వం విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ చాలా తక్కువగా ఉంటున్నదని ఇటీవల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన నివేదిక స్పష్టం చేస్తున్నది. దీనికి తోడుగా గత విద్యా సంవత్సరాలతో పోల్చితే 2023 - 24లో ఐఐటిలో బి టెక్ చేసిన విద్యార్థినీవిద్యార్థుల ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయనే ఆశ్చర్యకరమైన విషయాన్ని కూడా వెల్లడించడం విశ్మయాన్ని కలిగిస్తున్నది. 2021- 22లో భూటాన్‌లో విద్యకు 7.47 శాతం నిధులు, మాల్దీవుల్లో 4.67 శాతం కేటాయించగా భారత ప్రభుత్వ విద్య కేటాయింపులు 4.12 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నూతన విద్య విధానం-2020 అమలు సజావుగా, సత్ఫలితాల దిశగా పయనించడానికి కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని కూడా సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఐఐఎం ప్రాంగణ నియామకాల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ప్రతిష్టాత్మక ఐఐటి, ఐఐఐటి సంస్థల్లో 2021 - 22తో పోల్చితే 2023 - 24లో ప్రాంగణ నియామకాలు 10 శాతం వరకు తగ్గాయని కమిటీ అధ్యయనంలో తేలింది. దేశవ్యాప్త 23 ఐఐటీల్లో ఐఐటి-వారణాసి మినహ (2021-22లో 83.15 శాతం నుంచి 2023-24లో 88.04 శాతానికి పెరగడం గమనించారు) మిగిలిన 22 ఐఐటీల్లో బి టెక్ పూర్తి చేసిన యువత క్యాంపస్ ప్లేస్మెంట్లు తగ్గడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ఐఐటీ - మద్రాస్‌లో 2021-22లో 85.71 శాతం నుంచి 2023-24లో 73.29 శాతానికి తగ్గడం గమనించారు. అదే విధంగా ఐఐటి-బాంబేలో 96.11 శాతం నుంచి 83.39 శాతానికి, ఐఐటి - కాన్పూర్‌లో 93.63 శాతం నుంచి 82.48 శాతానికి, ఐఐటి-ఢిల్లీలో 87.69 శాతం నుంచి 72.81 శాతానికి, ఐఐటి-గౌహతిలో 89.77 శాతం నుంచి 79.10 శాతానికి, ఐఐటి-రూర్కీలో 98.54 శాతం నుంచి 79.66 శాతానికి, ఐఐటీ - హైదరాబాద్?లో 86.52 శాతం నుంచి 69.33 శాతానికి, ఐఐటి-ధార్వాడ్‌లో 90.20 శాతం నుంచి 65.56 శాతానికి, ఐఐటి-జమ్మూలో 92.08 శాతం నుంచి 70.25 శాతానికి ప్రాంగణ నియామకాలు తగ్గడం గమనించారు. ఐఐటి, ఐఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రాంగణ నియామకాలు తగ్గడానికి యువత ఉన్నత విద్యకు మెగ్గు చూపడం, ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా మారడం, జాబ్ మార్కెట్‌లో వచ్చిన మార్పులు, ఆధునిక నాణ్యమైన బోధనల్లో కొంత అలసత్వం లాంటివి ముఖ్య కారణాలుగా చెప్పబడ్డాయి. అదే విధంగా ఎంఎన్‌సిలు ప్రాంగణ నియామకాల్లో అందించే వార్షిక వేతనాలు లేదా ప్యాకేజీల్లో కోతలు కూడా గమనించబడినవి. ఆధునిక శాస్త్ర సాంకేతిక విద్యాబోధనల్లో సకారాత్మక మార్పులు రావాలని, అధ్యాపకులకు దశల వారీగా ఆధునిక టెక్నాలజీ రంగాల్లో శిక్షణలు ఇవ్వాలని, క్యాంపస్-పరిశ్రమల ధ్య అంతరాలను చెరిపి వేయాలని కూడా స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేయడం సముచితంగా ఉన్నది. ఎన్ఐటీల్లో వార్షిక వేతనాల ప్యాకేజీల సగటు కనిష్ఠంగా ?5 లక్షల నుంచి అత్యధికంగా ?15 లక్షల వరకు మాత్రమే అందించడం విచారకరం. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం-2020 అమలుకు సిద్ధంగా లేకపోవటంతో సర్వశిక్ష అభియాన్, పిఎం శ్రీ పథకాలకు దూరంగా ఉన్నాయనే కారణాలతో ఆయా రాష్ట్రాలకు విద్యా నిధుల విడుదలను ఆపి వేయడం జరిగిందని, ఇది మంచి పరిణామం కాదని కూడా కమిటీ అభిప్రాయపడింది. తమిళనాడుకు చెందిన దాదాపు 2,152 ?1,000 కోట్లు, కేరళకు చెందిన 1,000 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ? 860 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని తేలింది. దేశం గర్వించదగిన అంతర్జాతీయ స్థాయి ఐఐటీల్లో సహితం ప్రాంగణ నియామకాలు తగ్గడం అనే అంశాన్ని తేలికగా తీసుకోకుండా సత్వరమే యువతలో అత్యాధునిక నైపుణ్యాల శిక్షణలు అమలు చేయడం మాత్రమే ఏకైక మార్గమని కమిటీ అభిప్రాయపడుతూ ఐఐటీలకు సూచనలు చేసింది. రానున్న రోజుల్లో ఐఐటీల్లో దాదాపు 100 శాతం వరకు ప్రాంగణ నియామకాలు సుసాధ్యం కావాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఐఐటీ యాజమాన్యాలు కూడా వడి వడిగా అడుగులు వేయాలని కోరుకుందాం.

# ఏకదంతా మిత్రమండలి ఆధ్వర్యంలో విజ్ఞానాన్ని పెంచే మహత్తరమైన కార్యం




### ఏకదంతా మిత్రమండలిని అభినందిస్తున్న బెల్లంపల్లి ప్రజలు..

**బెల్లంపల్లి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** ఏకదంతా మిత్రమండలి నిర్వాహకులు శ్రీనివాస్ ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో చిన్నారుల కోసం యువకుల కోసం నిర్వహించే సమ్మర్ గేమ్స్ ఫెస్టివల్లో భాగంగా ఈ సంవత్సరం నాలెడ్జ్ ఆన్ వాల్స్. కార్యక్రమం 28వ వార్డు బస్తీ వాసులకు విజ్ఞానాన్ని అందించే ఒక మహత్తర కార్యంగా నిలిచింది.ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి పడుకునే వరకు చిన్నారులు యువకులు అందరూ కలిసి కాలనీ గోడలపై చదువుకు, విజ్ఞానానికి, పర్యావరణానికి సంబంధించినటు వంటి రంగురంగుల చిత్రపటాలు వేసి బస్తీ వాసులనే కాకుండా బెల్లంపల్లి ప్రజలను ఆలోచింపజేసి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమం తమ పిల్లలకే కాదు




తమకు కూడా ఎంతో మేలుదాయకంగా ఉంది జ్ఞానాన్ని అందిస్తుందని బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తలపెట్టిన బొంతల శ్రీనివాస్ కి ఆ బస్తీ యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ ఇంద్ర కుమార్, సహాయకు లుగా లింగాల కిషోర్,పొట్ట ఆంజనేయ ప్రసాద్, దమ్మ విజయ్,ముల్కల సాయి,పసులేటి సాయి, హర్షిత్, పొట్ట నిఖిల్, లింగాల మోహన్, రోహిత్, మనీష్, చిన్నారులు తమ వంతు సహాయ సహకా రాలు అందించారు.

# బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్ననేర్ధం భాస్కర్ గౌడ్






**ఉప్పల్,ఏప్రిల్ 02 (సూర్యరే)** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ లో పాపన్న విగ్రహం దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న సేన, తెలంగాణ ఉద్యమ నేత,నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి సేవా సంస్థ ఫౌండర్ నేర్ధం భాస్కర్ గౌడ్,గజ్జెల సత్యరాజ్ గౌడ్,బూత్కూరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి , బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,లు విచ్చేసి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్ద అని అన్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ...రాజకీజనత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపు సదానంద్,చిలుకానగర్ బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్,చిలకనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దత్త సాయి,తెలంగాణ సంపత్,మొరిగాడి ఉపేందర్ గౌడ్,ఘనగాని అంజయ్యగౌడ్,పల్సం సోమన్నగౌడ్, బూత్కూరి సాయిగౌడ్,మల్లం నరేష్ గౌడ్,మట్ట రమేష్ గౌడ్,చిత్తలూరి ఉపేందర్ గౌడ్,వంగ రాజు గౌడ్,మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి,న్యూ హేమనగర్ కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్,పాశం హేమలత గౌడ్,బూడిద జాంగిర్ గౌడ్,సకినాల ప్రసాద్ నేత,హమీద్, సుధాకర్ కేశవ్, రామకృష్ణ గౌడ్,వెంకటేష్ గౌడ్,అంజి,సునీల్ నాయక్, కొయ్యడ రాజయ్య,నాగు సత్యనారాయణ, బాలు, కట్ట వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315వ వర్ధంతి వేడుకలు

**నిజాంపేట,ఏప్రిల్2(సూర్యరేఖ)** మండల కేంద్రం లోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ...తెలంగాణ చత్రపతిగా పిలుచుకునే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిం చామన్నారు.గౌడ కులస్తులకే కాకుండా బహుజన వాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,అని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్,వెల్దుర్తి బాల్ రాజుగౌడ్, చిన్న అంజాగౌడ్,బాలగౌడ్,బజార్ కొండగౌడ్,రంజిత్ గౌడ్,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నవీన్ గౌడ్,బొప్పారం




రాజు గౌడ్, చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి..



**బెల్లంపల్లి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని పట్టణంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ హరిక్రిష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు.అక్రిడియేషన్ కార్డుతో సంబంధం లేకుండా వివిధ పత్రికల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలుకేటాయించాలన్నారు.అక్రిడిటేషన్ పేరుతో కొంత మందికే ఇంటి స్థలాలు కేటాయించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే.సదానందం,ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పాండే,కోశాధికారి కే.నవీన్,ఉపాధ్యక్షులు డి.భాస్కర్,ఐ.రమేష్ ప్రెస్ క్లబ్ సభ్యులుపాల్గొన్నారు.

### పాదయాత్రకు మంచి స్పందన..

కైలాస్ శ్రీనివాసరావు.



**కామారెడ్డి,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ వెళ్తుంటే ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆయన తెలిపారు.అనంతరం వార్డు సభ్యులతో కలసి ప్రతిజ్ఞ చేశారు.రేపటి నుంచి ప్రతి మండలంలో పాదయాత్రలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కారంగుల అశోక్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజ్,వార్డు మాజీ కౌన్సిలర్ రాజు,పిడుగు మమత,సాయిబాబా, మాజీ కౌన్సిలర్ కన్నయ్య, తేజపు ప్రసాద్,పిప్పిరి చందు సాయిలు,కిరణ్,సత్యం,జాకీర్,సన్నీ తో పాటు మహిళలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు,తోటి స్నేహితులు..





**నిజాంపేట,ఏప్రిల్2(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన చెర్ల ప్రదీప్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి గ్రామస్తులు,స్నేహితుల ద్వారా సేకరించ బడిన రూ.28 వేలు నగదును పోస్ట్ ఆఫీస్ సుకన్య సమృద్ధి స్కీంలో జమ చేసి ప్రదీప్ కుటుంబ సభ్యులకు పోస్ట్ ఆఫీస్ పాసుబుక్,ను అందించడం జరిగింది.స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి,ఆకుల రమేష్,ఆకుల శ్రీనివాస్,వై.ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కంతారెడ్డి తిరుపతిరెడ్డి





**నిజాంపేట,ఏప్రిల్2(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన గరిగే రామస్వామి బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంతారెడ్డి తిరుపతి రెడ్డి,స్పందించి బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందించారు.అలాగే జెడ్ చెరువు తాండ గ్రామానికి చెందిన తుకారం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కంతారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5వేలు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,మాజీ సర్పంచ్ అరుణ్,కుమ్మరి సత్తయ్య, గరిగే రామచంద్రం,సోమ్లా నాయక్, రవి, లౌక్య,తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





## మాట ఇచ్చా..పని చేసి చూపించా.కార్పొరేటర్ బన్నాల

**చిలుకానగర్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని ఇందిరానగర్ లో వాటర్ బోరు పనులను కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ బుధవారం పర్యవేక్షించారు.చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్ కాలనీలో మార్చి 20వ తారీకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసిన మంచినీళ్ళ బోరు పనులను బుధవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బోర్ పనులను పర్యవేక్షించడం జరిగింది అనంతరం బిగించిన వాటర్ బోర్ స్విచ్ ఆన్ చేసి బోర్ ను ప్రారంభించడం జరిగింది.బోర్ లోంచి వచ్చిన నీళ్లను చూసి కాలనీవాసులు ఎంతో ఆనందంతో ఉప్పొంగిపోయారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ. ఇందిరానగర్ కాలనీలో వేసవికాలంలో కాలంలో మంచినీళ్లకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని చెప్పిన కాలనీ వాసులకు బోరు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారంగా ఈ ఎండాకాలంలో వారికి నూతన బోర్ వేయించి వారి సమస్య తీర్చినందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ,ఎన్నో సంవత్సరాల నుంచి ఎండా కాలంలో మంచి నీళ్లకు ఎంతో ఇబ్బంది పడుతున్న సమయాన ఈ బోరు వేయించినందుకు వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,డిఈ.వెన్నెలగౌడ్,ఏఈ రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,కాలనీ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్,ప్రధాన కార్యదర్శి,ఫోటో బాలు కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ లక్ష్యం..

**జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**



**కామారెడ్డి,ఏప్రిల్ 02.(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన లభిస్తోందని అయన అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన ఈ పథకంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రూ.3 లక్షల వరకు రుణాలు మంజూరు చేయనుందని, ఇందులో 60 శాతం నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుందన్నారు దాదాపు రూ.5 లక్షల మందికి రూ.6,000 కోట్ల మేర ఈ రుణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని,అర్హులైన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని,దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ అమలు చేయడం,రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు అని అన్నారు.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని,పేదలకు కడుపు నిండా అన్నం పెట్టాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షణీయమన్నారు.నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రాజీవ్ వికాసం,పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గానికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు..




**నిజాంపేట,ఏప్రిల్2(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని చీఫ్ సూపరిండెంట్ నాగమణి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ రమేష్ బాబు,అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మార్చి నెల 21 నుండి ప్రారంభమైన పది పరీక్షలు ఏప్రిల్ 2 బుధవారం ప్రశాంతంగా ముగిసాయన్నారు.పరీక్ష కేంద్రానికి 144 మందికి 143 మంది హాజరయ్యారని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశారన్నారు.ఈ పరీక్షలకు సహకరించిన పోలీస్ శాఖ, వైద్య సిబ్బంది,కి విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్విజిలేటర్లు రవీందర్, అర్జున్,నరేష్,ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని పది విద్యార్థులకు అవగాహన..



**నిజాంపేట,ఏప్రిల్2(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ పొందాలని కళాశాల అధ్యాపకులు రమేష్ కోరారు.ఈ మేరకు బుధవారం నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు.ప్రభుత్వ కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ... అనుభవం గల అధ్యాపకులతో ఉచిత విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు బస్ పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. లక్షలాది రూపాయలు చెల్లించి ప్రైవేట్ కళాశాలలో చేరవద్దని ఆయన సూచించారు.కళాశాలలో వస్తున్న ఫలితాలను ఆయన విద్యార్థుల కు తెలియజేశారు. విశాలమైన తరగతి గదులతో పాటు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.

## రామంతపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు..



**ఉప్పల్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** రామంతపూర్ గౌడ సంఘం పెద్దల సౌజన్యంతో పచ్చిమట్ల అనిల్ గౌడ్,సుధాగాని మల్లేష్ గౌడ్,ల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతిని బుధవారం వెంకట్ రెడ్డినగర్ బస్టాండ్ ప్రాంగణంలోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతిని వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ గౌడ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్,వెంకన్నగౌడ్,బాలకృష్ణ గౌడ్,పూజారి సోమయ్య గౌడ్,బందయ్య గౌడ్,మెడికల్ మల్లేష్ గౌడ్, అలాగే వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయికిరణ్,పిసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామంతపూర్ గౌడ సంఘం పెద్దలు,సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల వారు ఏకమైతే రాజ్యాధికారం సాధించవచ్చని పేర్కొన్నారు.16వ శతాబ్దంలోనే బీసీలను ఐక్యం చేసి రాజ్యాధికారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చేసిన మహాయోధుడిని కొనియాడారు. అనంతరం యువ నాయకులు పేదలకు పండ్లు పంపిణీ చేయడం చేశారు.

# హెచ్ సిఏ వైఖరిని నిరసిస్తూ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉప్పల్ క్రికెట్ స్టేడియం ముట్టడి





**ఉప్పల్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ రావు వైఖరిని నిరసిస్తూ ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముట్టడించారు. స్టేడియం ముందు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్ నాయకులు బయట నుంచి జగన్ మోహన్ రావుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జగన్మోహన్ రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసే సమయంలో పోలీసులు యూత్ కాంగ్రెస్ నేతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ... హెచ్ సి ఏ అధ్యక్షులు జగన్ మోహన్ రావును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టికెట్స్ ను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్స్ కు అక్రమంగా అమ్మకాలు చేస్తుందని అన్నారు. క్రికెట్ అభిమానులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర నిరాశలకు గురి చేసిందని వెల్లడించారు వెంటనే హెచ్సీఏ అధ్యక్షులు జగన్ మెహన్ రావును తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. నిరసన ధర్నా చేపట్టిన ఆకారపు అరుణ్ పటేల్ ను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు. జగన్మోహన్ రావు పై విచారణ జరపాలని ఉప్పల్ పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వాసు,ప్రశాంత్, అశోక్, కిషోర్, సచిన్ జయంత్,సాయిచరణ్, నవకాంత్, షాహిద్ జాఫర్ రేవంత్, భాను, బాపిరెడ్డి, సంపత్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా హెచ్.బి కాలనీలోని సర్వాయి పాపన్న విగ్రహానికి,స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి పూలమాలలు వేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి కృషిని, పట్టుదలను, వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిద అన్నారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సబ్బండ వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడంతోపాటు, స్వరాష్ట్రంలో వేలాది మంది దళిత,బహుజన బిడ్డలను నాయకులుగా తీర్చిదిద్దడం ద్వారా పాపన్నగౌడ్ ఆశయాల సాధన కు శక్తి వంచన లేకుండా కృషి చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్,మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఆవిష్కరించినఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 2 (సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,25 వేల పెన్షన్స్ సౌకర్యం చేస్తామని, దాదాపు రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంతవరకు ఉద్యమకారుల అంశంపై స్పందించకపోవడం సోచనీయమన్నారు. స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో కలిసి ప్లీనరీ సమావేశం పోస్టర్ రిలీజ్ చేయించి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా స్వామి,అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్ గంగాపుత్ర,రాష్ట్ర మీడియా ప్రతినిధి దొమ్మాటి కిరణ్ కుమార్,టియుఎఫ్ ప్రతినిధి భాస్కర్,ఫోరం సభ్యులు నర్సింహ్మాచారి, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై దాడి అమానుషం

**బీజేపీ క్రమ శిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్**



**తుర్కయంజాల్,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** ప్రకృతిని,జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని పోరాటం చేస్తున్న హెచ్ సీయూ విద్యార్థులపై లాఠిఛార్జి చేయడం అమానుషం అని బీజేపీ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ లో అయన మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అమ్ముకోవడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రతి పనికి ఇందిరమ్మను గుర్తు చేసే కాంగ్రెస్ ఇప్పుడు ఇందిరమ్మ చొరవతో ఏర్పాటు అయిన భూములను లాక్కోవలని చూస్తున్నారని అన్నారు. వన్య ప్రాణులను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వం పగలు,రాత్రి తేడా లేకుండా బులడోజర్ దింపి వాటిని చెల్లా చేదురు చేయడం తెలంగాణ ప్రజల కలచి వేస్తుందని అన్నారు. ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో వెనక్కి తగ్గాలని అయన డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ నేత చిటకోర్ అశోక్ అకాల మరణం తీరని లోటు..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,బండారి నీలంరెడ్డి**



**నాచారం,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిటకోర్ అశోక్ గుండెపోటుతో అకాల మరణం చెందడంతో బారాస పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, సోదరుడు బండారి నీలంరెడ్డి అశోక్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అశోక్ కుమార్ 35 సంవత్సరాల నుండి బండారి వారి కుటుంబంతో కలిసి పనిచేస్తున్నాడని, ఒక కుటుంబ సభ్యునిగా కలిసిమెలిసి ఉండే మంచి నాయకుడిని కోల్పోయామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్,కట్ట బుచ్చన్నగౌడ్,ప్రీతిరెడ్డి,భాగ్య,విట్టల్ యాదవ్, దాసరి కర్ణ, భాను,టేకులపల్లి రామచందర్, చంద్రశేఖర్,ఖాదర్,సంతోష్,ఈశ్వర్ గౌడ్, నర్సింగ్ రావు,బొట్టు మల్లీ,కెప్టెన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు డీ వ్యక్తికి తీవ్ర గాయాలు..



**నిజాంపేట,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన చింతకింది భాను,పులిమామిడికి తన బైక్ పై వెళుతున్న క్రమంలో నార్లపూర్ గ్రామానికి చెందిన బెజమైన వెంకటేష్,తన బైక్ పై నిర్లక్ష్యంగా నడపడంతో ఎదురుగా వస్తున్న భాను,బైకుకు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో అతనికి మెరుగైన వైద్య చికిత్స కోసం 108 అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించారు. గాయాలైన భాను,చిన్న నాన్న రాములు,ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**రామంతపూర్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** పేదవాని ఇంట్లో సన్న బియ్యం వండాలి..పేదవాని కడుపు నింపాలి ప్రతిరోజు పండుగ కావాలి..అనేదే భారత ప్రధాని నరేంద్రమోడీ ఆలోచన అని రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పేర్కొన్నారు.బుధవారం ఆర్టీసీ కాలనీలోని చౌకధరల దుకాణం దగ్గర రామంత పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, ముత్తినేని జగదీష్,రేవు నరసింహ కురుమ,డివిజన్ అధ్యక్షు లు వంగాల సంతోష్ గుప్తా,ప్రధాన కార్యదర్శిలు సంకూరి కుమారస్వామి,ఉలుగొండ నారాయణ దాసు, నాగేష్ గుప్తా,అల్లాడి నిరంజన్ గౌడ్, దయానంద రెడ్డి, తమ్మలి రవి,పలుగుల అంజయ్య పటేల్,కల్మ కళ్ళ లింగం,దర్శనాల సుధాకర్, వేముల తిరుపతయ్య, పత్రి శ్రీనివాస్, వీణ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేద ప్రజలకు వరం

**ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న ఘనత ప్రధాని నరేంద్రమోడీదే**




**ఉప్పల్,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని చిల్కానగర్ డివిజన్ బిజెపి నూతన అధ్యక్షులు డప్పు దత్తసాయి అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోడీ చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.పేదవాని ఇంట్లో సన్న బియ్యం ఉండాలి,పేదవాడి కడుపు నింపాలి,ప్రతి ఒక్కరూ సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తీనాలనే గొప్ప సంకల్పంతో నరేంద్ర మోడీ ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు.కేంద్రప్రభుత్వం ఐదు కిలోల సన్న బియ్యం ఇస్తుందని,దానికి కేవలం ఒక కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యం లబ్ధిదారులకు వస్తున్నాయని,కానీ మొత్తం తామే ఇస్తున్నట్లు రేవంత్ రెడ్డి సర్కారు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుని తెలిపారు. సోమ్ము కేంద్రానిది.సోకు రాష్ట్రానిది అని గోనె శ్రీకాంత్ విమర్శించారు. డప్పు దత్త సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య,వీరారెడ్డి, భరత్ రెడ్డి, కొండల్ రావు మాట్లాడుతూ. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కరోనా కష్ట కాలం నుంచి పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న విషయం తెలిసిందే,ఏడాదికి రూ. పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న మోదీ సర్కారు మళ్లీ సన్న బియ్యానికి 2800 కోట్లు ఖర్చు చేయనుందిని ఇప్పుడు ఉచితంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని,పేద ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియ చేస్తూ వారి బ్యానర్ ను చిల్కానగర్ డివిజన్‌లోని పలు రేషన్ షాపుల్లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కావాలి నర్సింహ్మా, పారుపాటి రాంరెడ్డి,తెలంగాణ సంపత్, పోలోజు శ్రీనివాస్ చారి,పెరుమాళ్ శివ కుమార్, కాసుల రామకృష్ణ గౌడ్,సుమన్ నాయక్ నాంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫిల్టర్ ఇసుకపై పక్క సమాచారం ఉన్న అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.?

**ఆగని అక్రమ ఇసుక ఆగడాలు..పలు ప్రాంతాల్లో ఏర్పాటైన కృత్రిమ ఇసుక స్థావరాలు**

**అక్రమ ఇసుక వ్యాపారులపై చర్యలు ఎక్కడ.?**

**పక్క సాక్షధారాలు ఉన్నప్పటికీ అక్రమాలని అడ్డుకోలేకపోతున్న అధికారులు..**

**సమాచారం తెలిపిన చర్యలు లేకపోవడంపై మండిపడుతున్న గ్రామస్తులు..**

**పరిగి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** ప్రభుత్వం అక్రమ మట్టి,అక్రమ ఇసుక వ్యాపారలపై కఠినమైన చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వికారాబాద్ జిల్లాలో మాత్రం కొన్ని ప్రాంతాల్లో యదేచ్ఛగా అక్రమ ఫిల్టర్ ఇసుక వ్యాపారం కొనసాగుతుంది.కొంతమంది సంబంధిత అధికారులు అక్రమ ఇసుక వ్యాపారులపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గలోని దోమ మండల పరిధిలో గత కొద్ది నెలలుగా అక్రమంగా ఫిల్టర్ ఇసుక దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతుంది.అక్రమ ఫిల్టర్ ఇసుక రవాణాను గమనించిన గ్రామస్తులు నమ్మకస్తులైన వ్యక్తుల ద్వారా పక్కా సమాచారంతో అనుమతి లేకుండా ఫిల్టర్ చేస్తున్న ఇసుక సమాచారాన్ని, ఫిల్టర్ ఇసుక డంప్ చేసిన ప్రాంతాన్ని వీడియో ఫోటోలు ద్వారా మే 22న సంబంధిత శాఖ అధికారులకు మండల తాహసిల్దార్,కి తగిన ఆధారాలతో సమాచారం తెలుపడం జరిగింది. స్పందించిన మండల తాహసిల్దార్ విచారణ నిమిత్తం దోమ మండలం ఉసేన్ నాయక్ తండాలో అక్రమంగా ఫిల్టర్ ఇసుక నిల్వ ఉంచిన స్థలానికి ఆర్ ఐని పంపించారు. అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక వాస్తవమేనని గ్రహించిన ఆర్ఐ విచారణ పూర్తి చేసి తగిన రిపోర్టుని తాహసిల్దార్ కి అందజేయడం జరిగిందని వివరించారు.ఈ విచారణ పూర్తయి నేటికీ పది రోజులు గడుస్తున్నా అక్రమ ఫిల్టర్ ఇసుక వ్యాపారులపై ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.?ఇంత నమ్మదగిన సాక్షదాయాలతో పక్క సమాచారం తెలిపినప్పటికీ అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోలేకపోవడంపై సమాచారం తెలిపిన గ్రామస్తులు,సంబంధిత అధికారులు మామూళ్లకు అలవాటు పడి అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదని సంబంధిత అధికారుల తిరుని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమ సంఘటనలు మరోసారి జరిగితే సంబంధిత అధికారులకు మేము ఏ విధంగా నమ్మకంతో సమాచారం తెలుపాలని మండిపడుతున్నారు.ఇలాంటి అక్రమ వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే సంబంధిత ఆధారాలతో అక్రమ వ్యాపారులపై సంబంధిత అధికారులపై తగిన సాక్షదారులతో కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.










## వెంకట్ రెడ్డినగర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు..



**ఉప్పల్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** రామంతపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఉత్సవాలను రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న 370 సంవత్సరాల క్రితమే మొగల్ చక్రవర్తులని ఓడించి గోల్కొండ కోటను వశపరచుకున్నారు. భువనగిరి కోట జనగామ జిల్లాలోని ఖిలా షాపూర్ కోట వర్శపరచుకొని ఒక నిరుపేద గౌడ జాతిలో పుట్టినటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులకు ఆదర్శంగా నిలిచాడు.అలాంటి వ్యక్తి వారసులైనటువంటి గౌడ జాతి బిడ్డలు అతని స్ఫూర్తితో బీసీలకు బహుజనులకు రాజ్యాధికారం కోసం అతని ఆశయాలకు పాల్పడాలని గౌడ సంఘం ప్రతినిధి వేములకొండ వెంకన్న గౌడ్ పిలుపునిచ్చారు. ఈ రామంతాపూర్ గౌడ సంఘం సభ్యులు మల్లం మల్లేష్ గౌడ్,గోద శంకరయ్యగౌడ్,పూజారి సోమయ్య గౌడ్,పచ్చిమట్ల అనిల్ గౌడ్,బొందయ్యగౌడ్, యాదగిరిగౌడ్,సూదగోని మల్లేష్ గౌడ్,భరత్ గౌడ్, మహేష్ గౌడ్,కాలనీ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్, శంకరయ్య ముదిరాజ్,కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలగాలి - రౌడిల్లా వ్యవహరిస్తే చర్యలు తప్పవు..




**బెల్లంపల్లి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)**తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్య అత్తనూ గాయపరిచిన కేసులో వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది. తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చులాపూర్ గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామానికి చెందిన దాగం మల్లేష్ 38 సంవత్సరాలు అనే వ్యక్తి మద్యం మత్తులో భార్య అత్తనుగాయపరిచినందుకు మల్లేష్ ను అరెస్టు చేయడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.ఆయన కథనం ప్రకారం గత నెల 16 వ తేదీ సాయంత్రం 5 గంటలకు దాగం మల్లేష్ మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడుతుండగా భార్య లావణ్య అత్త రాజు అడ్డుపడగా వారిని కబ్గిరి గరిటతో వారి తలపై బలంగా కొట్టి గాయపరచడం జరిగింది.వారి ఫిర్యాధు మేరకు కేస్ నమోదు చేసి బుధవారం మల్లేష్ ను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఎలాంటి గొడవలు పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని రౌడీలగా వ్యవహరించి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం,రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం..

**జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్**



**అందోల్,ఏప్రిల్ 02(సూర్యారేఖ)** ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రోషన్ ప్రారంభించారు. బుధవారం మామిడిపల్లి గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రారంభించామన్నారు. ఒక నాడు తెల్లన్నం అంటేనే తెల్వకుండే పండగ పూటనే తినేది నేడు ప్రతి పేదవాడికి మూడుపూటలా అన్నం పెట్టాలని శ్రీమంతుడే కాదు..ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని ప్రజా ప్రభుత్వం ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ తీసుకొచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ,డీలర్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు,యువకులు,యువజన సంఘాల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# బెల్లంపల్లిలోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద ఏర్పాటు





**బెల్లంపల్లి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ కేంద్రంగా నిర్వహిస్తున్న బాయిజమ్మ సాయి సనాతన ధర్మ భక్తి ప్రచార ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని వ్యవస్థాపకులు డాక్టర్ శంకర్- రాజేశ్వరి తెలిపారు.దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. వరుసగా ఐదో ఏడాది. బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ప్రారంభించి ఐదేళ్లు అవుతుంది.ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఆసుపత్రిలో కూడా పెద్ద ఎత్తున అన్నదానం చేస్తున్నారు.అలాగే పేదలకు దుప్పట్ల పంపిణీ,స్వెట్టర్ల పంపిణీ తదితర కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగంగానే ప్రతి సంవత్సరం కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ ఏడాది వేసవి వచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద వరుసగా ఐదవ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి, మేనేజర్ బొద్దున సతీష్,సేవకులు పోతరాజుల తిరుపతి,కాడపాక మహేందర్, తవిద్య,శ్రవిద్య, త్రయాక్షర్, మహర్షిత్, బిందు, శ్రావణి, శ్రీనిధి, శ్యామ్, అనిల్ భక్తులు, ప్రయాణికులు, బాటసారులు పాల్గొన్నారు.

## రెండు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత..






**శివంపేట,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** శివంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మాన్ బ్యాగరి కిష్టయ్య వాళ్ల తండ్రి అనారోగ్యం కారణంవల్ల మృతి చెందడం జరిగింది.ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయంతోపాటు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన బెస్త బాలమణి భర్త బాలేష్ అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆ బాధిత కుటుంబానికి పరామర్శించిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ ఆర్థిక సాయం నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి,కుమ్మరి శంకర్ ,అశోక్ సెట్,విజయ్,రవీందర్ గౌడ్, బొగ్గుల శ్రీనివాస్,బొగ్గుల కుమార్,బాలేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నార ు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

నౌసిలాల్ నాయక్



**కామారెడ్డి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** దేశ చరిత్రలోనే పేదలకు ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని మాచారెడ్డి మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ అన్నారు.పేదల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు.రేషన్ ద్వారా పేదలకు బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కృషితో అటు సంక్షేమం,ఇటు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.వందల కోట్ల నిధులతో ఇప్పటికి మాచరెడ్డి మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎంసి డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్,పోదరల రామచంద్రం ఎస్టీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్లాం, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,భూక్యా బన్సి నాయక్,భూక్యా సంజీవ్ అలీ ఖాన్, ప్రభాకర్.బోజయ నాయక్,పూల రాజు,పిట్లా శీను,శ్రీధర్ రావు. రవిందర్,మాన్ సింగ్, శంకర్, బంతిలాల్,సితారం,నరేష్,నాజం, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ఆస్తి పన్ను చెల్లించండి, రాయితీ పొందండి..

క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి.రాజు



**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలందరు తమ ఆస్తి పన్నును ముందస్తుగా 2025 ఏప్రిల్ 30 తారీఖు లోపున చెల్లించి 5% రాయితిని పొందాలని, ప్రభుత్వం కల్పించిన ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగ పరుచుకుని పట్టణాభివృద్ధికి తోడ్పడాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ జి. రాజు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ వారి ఆదేశాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును 2025 మార్చి 31 వరకు పూర్తిగా చెల్లించిన వారికి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను ముందస్తు చెల్లింపు చేసిన వారికి "ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్" స్కీమ్ ప్రకారం 5% రాయితీ(రిబేటు) చేసి ఆస్తి పన్ను చెల్లించుటకు వెసులుబాటు కల్పించడం జరిగిందని మున్సిపాలిటీ కమిషనర్ జి.రాజు తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు..




**మందమర్రి,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలును మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ దేవాపూర్ రైల్వే గేట్ ప్రాంతంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలో ఉన్న ఆధిపత్య కులాల అధికారాన్ని బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు.అణచివేత వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సర్వార్ సర్దార్ పాపన్న గౌడ్ గోల్కొండ కోటపై మొట్టమొదటిసారి జెండా ఎగరవేసిన మహాయోధుడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం నాయకులు నోముల ఉపేందర్ గౌడ్,మడిపల్లి వెంకటేశ్వర గౌడ్,వడ్లకొండ కనుకయ్యగౌడ్,సొల్ల వెంకాగౌడ్,నోముల శ్రీనివాస్ గౌడ్,సట్ల సంతోష్ గౌడ్, రంగు రవీందర్ గౌడ్,బండి శంకర్ గౌడ్,బుర్ర ఆంజనేయులు గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్,కత్తి నర్సాగౌడ్,దూలం రవీందర్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,కొయ్యడ కుమార్ గౌడ్, రంజిత్ గౌడ్,శంకర్ గౌడ్,పంజాల రాజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత శిలాఫలకాలు...కొత్త శంకుస్థాపనలు..

శిలాఫలకాలపై ఉన్న పాత తేదీలపై రంగు పూతలు..

శిలాఫలకాలపై పదవి ముగిసిన ఎమ్మెల్సీల పేర్లు..




**రామయంపేట ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో బుధవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయాచోట్ల ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించడం జరిగింది.కాగా కొన్ని శిలాఫలకాలపై గతంలో ఉన్న పేర్లను అలాగే ఉంచి పాత తేదీలపై రంగులు పూసి ప్రస్తుత తేదీ వేశారు.కానీ పదవి కాలం ముగిసిన ఎమ్మెల్సీల పేర్లు అలాగే ఉండటం జరిగింది.ఈ విషయంలో అక్కడ ఉన్న అధికారులు కూడా ఈ విషయాన్ని గమనించి గమనించినట్లు వెళ్లారు. ఎమ్మెల్యే సైతం ఈ శిలాఫలకాలను పూర్తిగా చూడకుండా శంకుస్థాపనలు చేయడం జరగడం పట్ల చర్చనీయాంశంగా మారింది.

## పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో బీసీలకు అవకాశం కల్పించండి..



**పరిగి,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి మంత్రివర్గంలో ఒకరికి బీసీలకు స్థానం కల్పించాలని వికారాబాద్ జిల్లా టీ-జేఏసీ చైర్మన్, ముకుంద నాగేశ్వర్, పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వాలలో 2004 నుంచి 2024 వరకు గాని,ప్రస్తుత ప్రభుత్వంలో ఇప్పటివరకు పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్కసారి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మంత్రివర్గంలో స్థానం కేటాయించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి,పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి 2004 నుంచి 2013 వరకు రెండుసార్లు మంత్రిగా, తెలంగాణ స్వరాష్ట్రంలో 2019 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కూడా మంత్రిగా చేయరని, అదేవిధంగా తెలంగాణ స్వరాష్ట్ర తొలి మంత్రివర్గంలో పట్నం మహేందర్ రెడ్డి పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి 2014 నుంచి 2018 వరకు 2023లో ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు మంత్రిగా పనిచేయడం జరిగిందనీ తెలిపారు.అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలిచి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి శాసనమండలి చీఫ్ విప్ గా కొనసాగుతున్నారనీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సిహెచ్ మల్లారెడ్డి,2019 నుండి 2023 వరకు మంత్రిగా పనిచేశారని అన్నారు.పట్నం సునీతారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ గా రెండుసార్లు,ప్రస్తుత వికారాబాద్ జిల్లా నుండి ఒకసారి జిల్లా పరిషత్ చైర్మన్ పనిచేశారని,గత రెండు దశాబ్దాలుగా అత్యధిక బీసీ జనాభా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి బీసీల భాగస్వామ్యం చట్టసభల్లో,మంత్రివర్గంలో జిల్లా,రాష్ట్రస్థాయి పదవుల్లో శూన్యం అనీ అన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో కూడా పూర్వ రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఇప్పటివరకు బీసీలకు అవకాశం కల్పించలేదు.కావున బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతున్నామన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్వ రంగారెడ్డి జిల్లాలో మంత్రి పదవి ఇవ్వడానికి బీసీ ఎమ్మెల్యేలు లేని పక్షంలో ఎవరైనా అర్హులైన బీసీలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవిని కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించాలని అన్నారు.భవిష్యత్తులో తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న బీసీలు పదవుల కోసం రాజకీయ పార్టీలను అడుక్కోవడం మానేసి జనాభా ప్రాతిపదికన ఎన్నికలు ఏవైనా తమ ఓట్లను తమ బీసీ అభ్యర్థులకే వేసుకుని బీసీ నాయకుల ప్రాతినిధ్యాన్ని చట్టసభల్లో పెంచి రాజ్యాధికార సాధన దిశగా కృషి చేయాలని చెప్పారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం





**అభివృద్ధే నా ధ్యేయం..**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు..**

**రామాయంపేట,ఏప్రిల్ 02 (సూర్యరేఖ)** తమది మాటల ప్రభుత్వం కాదని,చేతల ద్వారా నిరూపిస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.బుధవారం రామాయంపేట మండలంలోని దామర చెరువు గ్రామంలో రూ.1.95 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం రామాయంపేట పట్టణంలోని పలు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.అలాగే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...తాను ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాది కాలంలో చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రూ.200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ రామయంపేటకు మంజూరు చేయించడంతోపాటు 20 ఎకరాలకు పైగా స్థలాన్ని సేకరించినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ కూడా



నీటి సమస్య లేకుండా నివారణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,దేమే యాదగిరి,గజవాడ నాగరాజు, యుగంధర్,అల్లాడి వెంకటి,కుస్తీ స్వామి,దండు రమేష్,ప్రకాష్,చిలుక గంగాధర్,బైరం శంకర్, కుమార్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సాంకేతిక సలహాలు

**చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్**

**మందమర్రి,ఏప్రిల్ 02(సూర్యరేఖ)** పంటల సస్యరక్షణ చర్యల్లో సలహాలు,సూచనలు అందించడానికి వ్యవసాయ అధికారులు ఏళ్ల వేళలా అందుబాటులో ఉంటారని,వివిధ పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు కేవలం వ్యవసాయ అధికారుల నుండి మాత్రమే పొందాలని వ్యవసాయ శాఖ చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ రైతులకు సూచించారు.బుధవారం మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజులతో కలిసి సంద్రోన్ పల్లి గ్రామంలో అన్నదాతల చెంతకు చేరి పంట సాగులో తగు సలహాలు మెలకువలను అందించారు.ఈ సందర్భంగా బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ...వివిధ రకాల పంటల సాగులో రైతులు విరివిగా సాంకేతిక పరమైన సలహాలు,కేవలం వ్యవసాయ అధికారుల నుండి మాత్రమే పొందాలని అన్నారు.పంటల సస్యరక్షణ చర్యల్లో సలహాలు, సూచనలు అందించడానికి వ్యవసాయ శాఖ అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని,వారి సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు బంధు,రైతు బీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలతో పాటు ప్రతి సీజన్ లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా అమలు చేయబడే డిజిటల్ పంటల నమోదుకు రైతులు సహకరించాలని



కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లబ్ది పొందుటలో ఏవైనా ఇబ్బందులు ఉంటే మండల పరిధిలోని అధికారులను సంప్రదించాలని,పంట మార్పిడికి రైతులు సహకరించాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా భూసారం కాపాడుకోవడమే కాకుండా చీడ పీడలకు ఆవాసం కాకుండా పంటలను కాపాడుకోవచ్చని, ఆహార ధాన్యాల కొరతను అధిగ మించవచ్చని తెలిపారు.తర్వాత ఆయిల్ పామ్ పంట ప్రయోజనాల గురించి అడవి పందుల బారి నుండి పంటలను కాపాడుకొను విధానాల పైన, అడవి పందుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు ఐలయ్య, రాజిరెడ్డి, లింగారెడ్డి,గోలెం మల్లేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి..

**అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు బిక్షపతి,అధ్యక్షులు కృష్ణ, రజనీకాంత్,కె కిషన్,డాక్టర్ వెంకటేశ్వర్లు**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ను అమలు చేస్తామని అసెంబ్లీ లో బిల్లు పెట్టాలని అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు బిక్షపతి, అధ్యక్షులు కృష్ణ,రజనీకాంత్,కె కిషన్,డాక్టర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల మహాధర్నాలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ మేరకు పార్లమెంట్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ మోడీకి విజ్ఞప్తి చేశారు.పార్లమెంటు సమావేశాలు రెండు రోజులు ఉండగానే బిల్లు పెట్టకపోవడంతో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల మహాధర్నా ఏర్పాటు చేయడంతో వారు పాల్గొన్నారు.

## ఈద్ ముబారక్ కార్యక్రమంకు హాజరైన మైనార్టీలు



**అందోల్,ఏప్రిల్02(సూర్య రేఖ)** రాయకోడ మండల పరిధిలోని కంకోల్ అభిషేక్ ఫంక్షన్ హాల్లో వైద ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మైనార్టీ సోదరులకు ఈద్ ముబారక్ ప్రత్యేక విందును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మునిపల్లి మండలాల మైనారిటీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ..ఆ అల్లా దయతో మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఎల్లవేళలా చల్లగా ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోనజీర్,పటేల్,బాబర్ పటేల్,గౌస్ పటేల్,ఐమద్,పాషా గోరి మియా, శన్నుబాయి, రఫీక్,జహీర్, ఖాజా, అన్వర్,చాంద్ భాషా, యూనిస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తానికి ప్రత్యామ్నాయం లేదు..

**డాక్టర్.బాలు**



**కామారెడ్డి ఏప్రిల్ 02(సూర్యరేఖ)** తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ లోని బి.ఎడ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బచ్చు శ్రీధర్ కుమార్ సహకారంతో ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...2007 నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సకాలంలో అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఘనతను సాధించడం జరిగిందన్నారు.వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని, సకాలంలో రక్తాన్ని అందజేసిన బచ్చు శ్రీధర్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి వివరాలను 9492874006 నెంబర్ కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను విమర్శించే స్థాయి నీది కాదు

**కౌన్సిలర్ గా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు..**
**ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు ఎలా చేస్తావు..**
**మాజీ కౌన్సిలర్ పై మండిపడ్డ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02** నిరంతరం రాజేంద్ర నగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే టి.ప్రకాష్ గౌడ్ ను మాజీ కౌన్సిలర్ విమర్శించడం సిగ్గు చేటని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.ప్లాట్ల కోసమే ఎమ్మెల్యేను విమర్శిస్తున్నావా ప్లాట్లు ఇచ్చి ఉంటే ఎమ్మెల్యే వెంట నువ్వు ఉండే వాడివా అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డివిజన్ ప్రెసిడెంట్ అయిపోగానే నోటికొచ్చినట్టు విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.స్వార్థ రాజకీయాల కోసమని నీ నోటి నుంచి వచ్చే మాటలు వింటే హాస్యాస్పదంగా ఉందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ ప్రజలు బస్తీకి ఏదో చేస్తావని నమ్మి ఓట్లు వేసి కౌన్సిలర్ ను చేస్తే బస్తీకి చేసింది ఏమీ లేదన్నారు.పార్టీకి నమ్మకద్రోహం చేసిన వ్యక్తి గతంలో టిడిపి పార్టీలో ఉండి కూడా పార్టీకి నమ్మకద్రోహం చేసిన వ్యక్తిని నేడు బీఆర్ఎస్ పార్టీ కూడా నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడైనా నమ్మకంగా పని చేసి ఒక మంచి రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకోవాలని హితువు పలికారు.ఇన్నాళ్లు ఎమ్మెల్యే వెంట ఉండి కూడా సొంత స్వలాభం కోసం పనిచేసిన వ్యక్తివి నువ్వు ఇప్పుడు డివిజన్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యావని, బాబుల్ రెడ్డి నగర్ బస్తీ సమస్యలపై పోరాడి అనుచరులకు తగిన న్యాయం చేయాలని సూచించారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి





**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు,గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు, మహనీయుల జయంతి మాజీ అధ్యక్షురాలు కుమారి అబ్దేసి సదాలక్ష్మి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు,గ్రేస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు, మహనీయుల జయంతి మాజీ అధ్యక్షురాలు కుమారి అబ్దేసి సదాలక్ష్మి అన్నారు. బుధవారం కుమారి అబ్దేసి సదాలక్ష్మితో పాటు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వనం నర్సింహా మాదిగ బిజెపి నాయకుడు తలారి అశోక్,తలారి శ్రీ రాములును,పత్తి రాజు,లను కలిసి డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలకు జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగలారం శ్రీనివాస్ లు,వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్, పంబాల రాజు,పీర్ల గూడెం వెంకటస్వామి, ఆదిరాల రవి కుమార్, ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## సోమ జగన్నాథం గుప్తా కుటుంబాన్ని పరామర్శించిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పట్లోల కార్తిక్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 02** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సామాజిక సంఘకర్త,నాలుగు దశాబ్దాల ఇంద్రారెడ్డి కుటుంబానికి సహచరుడు సోమ జగన్నాథం గుప్తా కుటుంబ సభ్యులను బుధవారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జి పట్లోల కార్తిక్ రెడ్డి పరామర్శించారు. మైలార్ దేవులపల్లి డివిజన్ బాబురెడ్డినగర్ లోని ఆయన సోమ శ్రీనివాస్ గుప్తా నివాసంలో నిర్వహించిన సోమ జగన్నాథం గుప్తా సంతాప సభకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ,కొలన్ సుభాష్ రెడ్డి, డి.రమేష్ ముదిరాజ్, రాఘవేందర్ యాదవ్, లక్ష్మీరాజ్, జయప్రకాష్, మైసిరెడ్డి, రాజేష్ యాదవ్, మహేష్ రాజు, ఈశ్వర్, హనుమంతు అరుణ్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్, అశోక్, రవి,కిషోర్, తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన సిరూర్ మచ్కూరి సురేఖ వివాహ వేడుక



**అందోల్,ఏప్రిల్02(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సిరూర్ గ్రామానికి చెందిన మచ్కూరి సురేఖ వివాహం కన్నుల పండుగగా జరిగింది.బాచుపల్లి శివారులో గల సంగమేశ్వర్ దేవాలయంలో జరిగిన వేడుకకు పెద్దసంఖ్యలో బంధువులు,స్నేహితులు తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షాపురం శివకుమార్,టివైజెఎఫ్ సంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షుడు బోయిని శేఖర్ ముదిరాజ్,మత్స్యకార సొసైటీ చైర్మన్ పుట్టిదత్తు,రాము,నాయీబ్రాహ్మణ శివ,అక్కి వివిధ గ్రామాల ప్రముఖులు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ ఒక చరిత్రత్మకమైన పథకం...



**శివంపేట,ఏప్రిల్02(సూర్యరేఖ)** పేదలకు సన్న బియ్యం పంపిణీ భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ధనికులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణని శివంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి నాగభూషణం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకమని ముఖ్యమంత్రి పేదల కోసం మాత్రమే ఈ పథకాన్ని శ్రీకారం చుట్టారని తెలిపారు.రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని ఈ పథకం పేదరికం పేదల గుండెల్లో నిలిచే పథకమని సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియం చేసుకోవాలని సూచించారు.ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు.

## అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం ఎస్పి అఖిల్ మహాజన్

**అదిలాబాద్ :** మహిళలకు ఎలాంటి సమస్యలున్న ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలి మహిళలు కళాశాలల నందు ఉద్యోగ స్థలాల నందు వేధింపులపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలి. షీ టీం ను సంప్రదించవలసిన నెంబర్ 8712659953 గత నెలలో జిల్లా వ్యాప్తంగా 34 అవగాహన కార్యక్రమాలు, 3 - ఈ పెట్టి కేసులు, 1 ఎఫ్ఐఆర్ కేసు నమోదు: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలియజేశారు. మహిళలు, విద్యార్థిని లకు ఉద్యోగస్థలాల నందు కళాశాలల నందు ఎలాంటి సమస్యలున్న వేధింపులు ఉన్న జిల్లా షీ టీం బృందాలను సంప్రదించాలని తెలిపారు. షీ టీం బృందాలని సంప్రదించడానికి 24 గంటలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ను 8712659953 తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు గత నెలల నందు 34 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఫిర్యాదులు అందిన వాటిలో మూడు ఈ పెట్టి కేసులు మరియు మావల పోలీస్ స్టేషన్ నందు ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఐదుగురు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా గల అన్ని పాఠశాలలు కళాశాలలో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థినిలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, మహిళలపై సైబర్ నేరాలు జరుగు పద్ధతులను, మహిళా చట్టాలపై నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని తెలిపారు.




# హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పోలీసుల తీరుపై విద్యార్థులు, ప్రొఫెసర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మ్యాడ్ హీరోతో కొత్త సినిమాని ప్రకటించిన నిహారిక.. అమ్మడి ప్లానింగ్ మామూలుగా లేదు..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. జొన్నలగడ్డ చైతన్యతో విడిపోయిన తర్వాత కొన్నాళ్లు వేదాంతం వల్లించిన నిర్మాత ఇప్పుడు కెరీర్‌లో స్థిర పడేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తుంది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు.



## వీరమల్లు సందేహాలు తీరినట్టే

పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. విఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.



## హీరోయిన్ శ్రీలీలకు ముఖ్యమంత్రి బహుమతి .. ఎందుకంటే?

పెళ్లి సందడి తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది శ్రీలీల. ఇటీవలే నితిన్ సరసన రాబిన్‌హుడ్ మూవీతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఉగాది కానుకగా రిలీజై థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లోనూ అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ సిక్కింలో జరుగుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ అంతా కలిసి ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సినిమా షూటింగ్ కోసం సిక్కింను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల, అనురాగ్ బసుకు తమ రాష్ట్ర సంప్రదాయం ప్రతిబింబించేలా బహుమతులు అందజేశారు. అంతేకాకుండా మూవీ షూటింగ్ సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తిస్తాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎంఓ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనురాగ్ బసు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తామని వెల్లడించారు. ఇక్కడ షూటింగ్ సమయంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతు, ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉందని కార్తీక్ ఆర్యన్ అన్నారు. మాకు భద్రత కల్పించినందుకు సిక్కిం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా షూటింగ్ సజావుగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిక్కింలోని ప్రకృతి దృశ్యాలు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తనను ఆకర్షించాయని హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఈశాన్య రాష్ట్రానికి తన మొదటి పర్యటనను నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,